క్లుప్తంగా

'ప్రతిపక్షాలకు భయం పట్టుకుంది'


గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి)

పాలకొల్లు అర్బన్: పాలకొల్లులో నిర్వహించిన సామాజిక సాధికార బస్సు యాత్ర విజయవంతం కావడంతో ప్రతిపక్షాలకు భయం పట్టుకుందని ఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బస్సు యాత్ర విజయవంతం కావడంపై ప్రజలకు, పార్టీ శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రానికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఉందని అన్నారు. బస్సు యాత్ర వైఎస్సార్‌సీపీ శ్రేణుల్లో నూతన ఉత్తేజాన్ని తెచ్చిందని వివరించారు.

మేడపాడులో ధన్వంతరి జయంతి


మేడపాడులో విజేతలకు బహుమతులు అందజేస్తున్న డాక్టర్ మల్లేశ్వరి

యలమంచిలి: మానవుని జీవన శైలి ఆయుర్వేదంతో ముడిపడి వుందని ప్రముఖ ఆయుర్వేద వైద్యురాలు డాక్టర్ మల్లేశ్వరి చెప్పారు. ధన్వంతరి జయంతిని పురస్కరించుకుని గురువారం మేడపాడు జెడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. విజేతలకు రిటైర్డు ఆంధ్రాబ్యాంక్ ఉద్యోగి రుద్రరాజు వెంకటపతిరాజు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో డాక్టర్ మల్లేశ్వరి మాట్లాడుతూ ఆయుర్వేదం మాత్రమే మానవునికి ఎటువంటి హాని కలిగించకుండా వ్యాధి నిరోధక శక్తి పెంచుతుందన్నారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ హెచ్ఎం దామోదరం ప్రసాద్, చిత్రలేఖన ఉపాధ్యాయులు శివరామరాజు, వ్యాయామోపాధ్యాయులు రేలంగి రామకృష్ణ, జి.రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

వీరవాసరం: చెడు వ్యసనాలకు దూరంగా ఉండి చక్కటి విద్యాభ్యాసంతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని భీమవరం ఇన్‌చార్జి డీఎస్పీ పైడేశ్వరావు విద్యార్థులకు సూచించారు. స్థానిక ఎస్ఎంబీటీ ఏవీఎస్ఎన్ డిగ్రీ కళాశాలలో గురువారం ఆయన విద్యార్థులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ప్రస్తుత సమాజంలో వైట్ కాలర్ నేరాలు, సైబర్ నేరాలు ఎక్కువయ్యాయని, ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వర్ధినీడి సత్యనారాయణమూర్తి, ఎస్సై పి.రమేష్ పాల్గొన్నారు.

సాంకేతికత జోడిస్తే మంచి దిగుబడులు

పాలకోడేరు: వ్యవసాయ రంగంలో సాంకేతికతను జోడిస్తే మంచి దిగుబడులు సాధించవచ్చని భీమవరం ఎస్ఆర్‌కేఆర్ ఇంజినీరింగ్ కళాశాల డైరెక్టర్ ఎం.జగపతి రాజు అన్నారు. మోగల్లు గ్రామంలో తన వ్యవసాయ క్షేత్రంలోని పదెకరాల విస్తీర్ణంలో పూసా బాస్మతి 1692 రకం సాగు చేశారు. ఈ పంటను రైతు కార్యచరణ సమితి నాయకులు, భీమవరం ఎస్ఆర్‌కేఆర్ ఇంజినీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం విద్యార్థులు, పాలకోడేరు మండల వ్యవసాయ శాఖ అధికారుల బృందం పరిశీలించారు. పాతపాటి మురళీ రామరాజు, సత్యనారాయణ రాజు, ఆర్ కృష్ణ చైతన్య పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికీ మేలు చేయడమే లక్ష్యం

చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు


నరసాపురం రూరల్: రుస్తుంబాదలో ప్రగతి నివేదికను ఆవిష్కరిస్తున్న చీఫ్‌విప్ ముదునూరి


నరసాపురం: 19వ వార్డులో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం


పాలకొల్లు సెంట్రల్: సమావేశంలో మాట్లాడుతున్న యడ్ల తాతాజీ


పోడూరు: సంక్షేమ పథకాల బోర్డును ప్రదర్శిస్తున్న నాయకులు

నరసాపురం రూరల్: ప్రతి కుటుంబానికీ మేలు చేసి భరోసాగా నిలవడమే ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. నరసాపురం మండలం రుస్తుంబాద గ్రామ సచివాలయం వద్ద వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన పాల్గొన్నారు. తొలుత రుస్తుంబాద గ్రామ ప్రగతి నివేదిక ఫ్లెక్సీని ఆయన ఆవిష్కరించి పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హత ఉన్న ప్రతీ పేద వారినీ గుర్తించి చేయూతనివ్వాలన్నదే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమన్నారు. గడిచిన నాలుగున్నర సంవత్సరాల కాలంలో రుస్తుంబాద గ్రామంలో రూ.28 కోట్లను వివిధ సంక్షేమ పథకాలకు అందజేశామని, రూ.29 కోట్లు అభివృద్ధి పనుల నిమిత్తం ఖర్చు చేస్తున్నామని ఆయన వివరించారు. అనంతరం రుస్తుంబాద పంచాయతీ పరిధిలోని గాదివారితోట ప్రాంతంలో గల యడ్ల రాజబాబు నివాసంలో పల్లె నిద్రకు ఉపక్రమించారు. కార్యక్రమంలో ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ పెండ్ర వీరన్న, జెడ్పీటీసీ సభ్యుడు బొక్కా రాధాకృష్ణ, ఎంపీపీ మైలాబత్తుల సోనీ, వైస్ ఎంపీపీ ఉంగరాల రమేష్‌నాయుడు, సర్పంచ్ బందెల భారతి, దొంగ మురళీకృష్ణ, కైల లావణ్య, తిరుమాని నాగరాజు, తిరుమాని కృష్ణంరాజు, జాన్‌కెనడీ, డొక్కుమళ్ల హేస్లీ, మైలాబత్తుల శ్రీను, కడలి రాంబాబు, యడ్లపల్లి హర్ష, మీసారపు కుటుంబరావు, శ్యాంబాబు పాల్గొన్నారు.

మొగల్తూరులో..

ప్రభుత్వం చేపట్టిన మంచిని ప్రజలకు వివరించే ప్రయత్నమే వై ఏపీ నీడ్స్ జగన్ అని చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. మొగల్తూరు మండలంలోని పడమటిపాలెం గ్రామసచివాలయం వద్ద జరిగిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన పాల్గొన్నారు. గ్రామంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాల డిజిటల్ బోర్డును ఆవిష్కరించారు. గడచిన నాలుగున్నరేళ్ల కాలంలో సచివాలయ పరిధిలో రూ.23.96 కోట్లు సంక్షేమ పథకాలకు అర్హులైన వారికి అందించామన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు తిరుమాని బాబ్జి, వైస్ ఎంపీపీ కైల సుబ్బారావు, జిల్లా మత్స్యకార సంఘం అధ్యక్షులు అంగ్రాజు చల్లారావు, సర్పంచ్ పడవల మేరీ సత్యనారాయణ, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొల్లాబత్తుల రవికుమార్, తన్నీడి గిరి, బర్రి వెంకన్న, గురుజు చిన్న, కొండ ఆదాం, బొక్కా నాగరాజు, బాషా, తదితరులు పాల్గొన్నారు. రేవు నారాయణరాజు, గణపతి, మోటుపల్లి రామభాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

నరసాపురం పట్టణంలో..

నరసాపురం: రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలన్నా, పేద, మధ్య తరగతి ప్రజల జీవితాల్లో మరిన్ని వెలుగులు రావాలన్నా.. రాష్ట్రానికి మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావాలని నరసాపురం మున్సిపల్ చైర్‌పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ పేర్కొన్నారు. వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని గురువారం నరసాపురం పట్టణంలో ఘనంగా ప్రారంభించారు. మృత్యుంజయనగర్ సచివాలయం పరిధిలోని 18,19 వార్డుల్లో కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం అందించిన సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు బూసరపు జయ, కౌన్సిలర్లు, నాయకులు కేసరి గంగరాజు, షేక్ బులిమస్తాన్, కావలి నాని, వంగా శ్రీకాంత్‌కన్నా, సఖినేటిపల్లి సురేష్, బర్రి జయరాజు, గోరు సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

పాలకొల్లు పట్టణంలో..

పాలకొల్లు సెంట్రల్: ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధే కోసమేనని వైఎస్సార్ పార్టీ దెందులూరు నియోజకవర్గ పరిశీలకులు యడ్ల తాతాజీ అన్నారు. గురువారం పట్టణంలోని మూడవ సచివాలయం 7,8 వార్డుల్లో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తాతాజీ మాట్లాడుతూ ఈ రెండు వార్డుల్లో ప్రజలకు ప్రత్యక్షంగా రూ 14.22 కోట్లు, పరోక్షంగా రూ. 7.11 కోట్లు మొత్తం సుమారు రూ. 21.33 కోట్లు అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందాయన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షులు చందక సత్తిబాబు వార్డు ఇంచార్జ్‌లు దొమ్మేటి వెంకట్రావు, బండి రమేష్, జేపీసీ సభ్యులు మద్దాల వాసు, మోర్త గిరీష్, నాయకులు ఖండవల్లి వాసు, బాకూరి నిరంజన్, చెన్ను విజయ్, పాలపర్తి కృపానాథ్ పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే రాష్ట్రానికి బంగారు భవిష్యత్

పోడూరు: సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డితోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి బంగారు భవిష్యత్ ఉంటుందని జెడ్పీటీసీ సభ్యుడు గుంటూరి పెద్దిరాజు అన్నారు. పోడూరు సచివాలయం-1 పరిధిలో గురువారం సర్పంచ్ శెట్టిబత్తుల సువర్ణరాజు అధ్యక్షతన 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వైఎస్సార్‌సీపీ జెండా ఆవిష్కరించారు. సచివాలయం వద్ద వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అమలు చేసిన సంక్షేమ పథకాల వివరాలతో డిస్‌ప్లే ప్రదర్శించారు. కార్యక్రమంలో ఎంపీపీ సబ్బితి సుమంగళి సాగర్, వైస్ ఎంపీపీ ఇందుకూరి సీతారామరాజు, సొసైటీ చైర్మన్ రుద్రరాజు శివాజీరాజు, దేవస్థానం చైర్మన్ పోడూరి సత్యసాయిబాబా, ఏపీ సీడ్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుమూడి రామచంద్రరావు, ఏఎంసీ డైరెక్టర్ గంటా గిరిబాబు, జేసీఎస్ కన్వీనర్ పైడి ఏసుబాబు తదితరులు పాల్గొన్నారు.

దేశానికి దిక్సూచిగా సీఎం జగన్

పెనుగొండ: సంక్షేమ పథకాలు రూపకల్పన, పారదర్శకంగా అమలు చేయడంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దేశానికి దిక్సూచిగా నిలిచారని ఆచంట ఏఎంసీ చైర్మన్ చిల్లే లావణ్య అన్నారు. గురువారం ఆచంట సచివాలయం వద్ద నిర్వహించిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆచంట సచివాలయం పరిధిలో 95 కోట్లుతో పత్యక్షంగా, పరోక్షంగా అందించిన సంక్షేమాన్ని వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ కోట సరోజనీ వెంకటేశ్వరరావు, మండలకన్వీనరు జక్కంశెట్టి చంటి, సచివాలయ మండల కన్వీనరు తమరాడ చంద్రశేఖర్, మండల బూత్ కన్వీనరు కుక్కల కిరణ్‌కుమార్, గ్రామ అధ్యక్షుడు పెచ్చెట్టి సత్యనారాయణ, ఉప సర్పంచ్ అడ్డాల పెద్దిరాజు, పంచాయతీ సభ్యులు ద్వారా పెద్దిరాజు పాల్గొన్నారు.

పెనుగొండలో...

పెనుగొండ సచివాలయం -01లో ఆంధ్రప్రదేశ్ జగనే ఎందుకు కావాలి కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. సర్పంచ్ నక్కా శ్యామలాసోనీ డిజిటల్ సంక్షేమ బోర్డును ఆవిష్కరించారు. పెనుగొండ బస్టాండ్ వద్ద పంచాయతీ సభ్యురాలు అయిన వల్లి పద్మావతి పతాకవిష్కరణ చేశారు. సంక్షేమంలో భాగంగా లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాల్లో రూ.20, 20, 49, 204, ఇతర స్కీంలు ద్వారా రూ.10,17,80,636లతో పాటు నాడు- నేడు, ఇతర అభివృద్ధి పథకాలు, నిర్మాణాలకు సుమారు రూ.100 కోట్లు ఖర్చుచేసినట్లు వివరించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు తాడి సుబ్బిరెడ్డి,, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి దంపనబోయిన బాబూరావు, ఆకెశెట్టి చంటి, ,యువజన విభాగం జిల్లా కార్యదర్శి జెంట్రీ శ్రీను, ఉపాధ్యక్షుడు పులిదిండి వెంకటేశ్వరరావు,మండల కన్వీనర్లు నలిమల్లి వేణుప్రతాపరెడ్డి, సాకా సుబ్రహ్మణ్యం, పలివెల శ్రీను, కాసాని శ్రీను పాల్గొన్నారు.

అన్నివర్గాల సంక్షేమానికి జగన్ కృషి

యలమంచిలి: సమాజంలోని అన్ని వర్గాల సంక్షేమానికి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేశారని ఎంపీపీ రావూరి వెంకటరమణ అన్నారు. వై ఏపీ నీడ్స్ కార్యక్రమంలో భాగంగా గురువారం యలమంచిలి సచివాలయ ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీపీ సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ పాతూరి బుచ్చిరాజు, సర్పంచ్‌ల చాంబర్ అధ్యక్షుడు వల్లభ నరసింహరావు, జేసీఎస్ కన్వీనర్ ఓదూరి భాస్కర రావు, జిల్లా యువజన నాయకులు ఉచ్చుల స్టాలిన్, సర్పంచ్‌లు కవురు గోపి, పాలంకి శ్రీనివాసరావు, పొన్నమండ నాగరాజు పాల్గొన్నారు.

పొలమూరులో

పెనుమంట్ర: మన గ్రామానికి జగన్ సంక్షేమ పథకాలు అందించారో ప్రజలు తెలుసుకోవాలని ఉద్దేశంతో సంక్షేమ పథకాల సమాచారం బోర్డును ఆవిష్కరించామని ఎంపీపీ కర్రి వెంకటనారాయణరెడ్డి అన్నారు. గురువారం పొలమూరు సచివాలయం వద్ద సర్పంచ్ కాకర రాజేశ్వరరావు అధ్యక్షతన వైఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా సంక్షేమ పథకాల సమాచార బోర్డును ఎంపీపీ ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ కలిదిండి రమేష్‌రాజు, వైస్ ఎంపీపీ వాసంశెట్టి కిరణ్, మండల కన్వీనర్ గూడూరి దేవేంద్రుడు, కొవ్వూరి చిన్నారెడ్డి, దండు రామచంద్రరాజు, కొవ్వూరి వేణుమాధవరెడ్డి పాల్గొన్నారు.

దళిత, బహుజనుల ఆత్మబంధువు సీఎం జగన్

పాలకొల్లు అర్బన్: దళిత, బహుజనుల సంక్షేమానికి ఎనలేని కృషి చేసి ఆ వర్గాలకు సీఎం జగన్ ఆత్మబంధువయ్యారని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) అన్నారు. పాలకొల్లు మండలం పూలపల్లి గ్రామ సచివాలయ ఆవరణలో గురువారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో గుడాల గోపి పాల్గొని మాట్లాడారు. ప్రత్యక్ష నగదు బదిలీ కింద రూ.19,26,42,487లను లబ్ధిదారులకు అందజేశారన్నారు. అలాగే సచివాలయ పరిధిలో నాడు – నేడు కింద పాఠశాలల అభివృద్ధి, రోడ్లు, ఇతర అభివృద్ధి పనుల నిమిత్తం రూ.2,50, 69,395 ఖర్చు చేసినట్లు వివరించారు. వీటికి సంబంధించిన ఫ్లెక్సీని సచివాలయం వద్ద గుడాల గోపి ఆవిష్కరించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు నడపన గోవిందరాజుల నాయుడు, పార్టీ మండల కన్వీనర్ విప్పర్తి ప్రభాకరరావు, కుంచిలపల్లి వినిస్టన్‌బాబు, పార్శి వెంకటరత్నం గుమ్మాపు పెద్దిరాజు, దొమ్మేటి శ్రీను, కర్ణి జోగయ్య, కె విజయలక్ష్మి, కడలి శివకుమారి, ఉనికిలి శ్రీనివాస్, ఉనికిలి పెద్దిరాజు, మడికి విక్రయ్, ఏనుగుపల్లి చంద్రశేఖర్ పాల్గొన్నారు.


పెనుగొండ: సచివాలయం-01లో డిజిటల్ సంక్షేమ బోర్డును ఆవిష్కరిస్తున్న సర్పంచ్ నక్కా శ్యామలాసోనీ


ఆచంట: సచివాలయం-01లో మాట్లాడుతున్న ఏఎంసీ చైర్‌పర్సన్ లావణ్య


యలమంచిలి: సంక్షేమ పథకాల ఫ్లెక్సీని ఆవిష్కరిస్తున్న ఎంపీపీ రావూరి వెంకటరమణ


పెనుమంట్ర: పొలమూరులో మాట్లాడుతున్న ఎంపీపీ కర్రి వాసురెడ్డి

ఘనంగా వరసిద్ధి వినాయకుని హోమం


కల్యాణం నిర్వహిస్తున్న కాణిపాకం ఆలయ అర్చకస్వాములు

పాలకొల్లు సెంట్రల్: పాలకొల్లు పట్టణంలో కాణిపాక వరసిద్ధి వినాయక హోమం, శ్రీ సిద్ధిబుద్ధి గణపతి కల్యాణం వైభవంగా నిర్వహించారు. గురువారం స్థానిక లజపతిరాయ్‌పేట క్షత్రియ కల్యాణ మండపంలో సేవ్ టెంపుల్స్, క్షత్రియ సంక్షేమ పరిషత్, ధర్మ పరిరక్షణ సమితి సంయుక్త ఆధ్వర్యంలో కాణిపాక వరసిద్ధి వినాయకుని హోమం, కల్యాణ కార్యక్రమాలు నిర్వహించారు. కాణిపాకం వినాయకుని ఆలయం నుంచి బుధవారం ఉత్సవమూర్తులను పాలకొల్లు తీసుకువచ్చారు. ఆలయ పురోహితుల బ్రహ్మత్వంలో ఈ పూజా కార్యక్రమాలు అత్యంత వైభవంగా జరిపించారు. ముందుగా మండపం బయట గణపతి హోమం నిర్వహించారు. అనంతరం మండపంలో సిద్ధి బుద్ధి వినాయకుని కల్యాణం జరిపించారు. ఈ కల్యాణంలో సుమారు 50 మంది దంపతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు మేకా శేషుబాబు, గజల్స్ శ్రీనివాసు, మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, మాజీ ఎమ్మెల్యేలు అల్లు వెంకట సత్యనారాయణ, బంగారు ఉషారాణి, కాణిపాకం వినాయక ఆలయ కమిటీ చైర్మన్ మోహన్‌రెడ్డి , ఈఓ వెంకటేషన్, జెడ్పీటీసీ సభ్యుడు నడపన గోవిందరాజులు నాయుడు, కుమార దత్తాత్రేయ వర్మ, డీటీడీసీ బాబు, మేడికొండ శ్రీనివాసు, మేడికొండ రామదాసు పాల్గొన్నారు.

నేడు నరసాపురం మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

నరసాపురం: స్థానిక మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం శుక్రవారం ఉదయం 11 గంటలకు మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో ఏర్పాటు చేసినట్టు మున్సిపల్ చైర్‌పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ చెప్పారు. అజెండాలోని అంశాలతో పాటుగా వార్డుల్లో నెలకొన్న సమస్యలను చర్చిస్తామని పేర్కొన్నారు. సభ్యులు విధిగా హాజరు కావాలని కోరారు.

14 నుంచి గ్రంథాలయ వారోత్సవాలు

నరసాపురం: జిల్లా గ్రంథాలయ సంస్థ ఆదేశాల మేరకు ఈ నెల 14 నుంచి గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్టు నరసాపురం గ్రంథాలయ అభివృద్ధి కమిటి అధ్యక్షుడు పీఎస్ త్రినాథ్, లైబ్రేరియన్ కేజేఎస్ఎల్ కుమారి చెప్పారు. గురువారం వారు విలేకరులతో మాట్లాడుతూ కాటన్‌పార్కు వద్ద నూతనంగా గ్రంథాలయ భవనం నిర్మిస్తున్న ప్రాంతంలో జెండా ఆవిష్కరించి ఉత్సవాలు ప్రారంభిస్తామని చెప్పారు. ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు ముఖ్య అతిథిగా పాల్గొంటారని వివరించారు. వారంరోజుల పాటు వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు చెప్పారు.

ఉచిత గుండె వైద్య శిబిరం

నరసాపురం: రోటరీక్లబ్ నరసాపురంశాఖ ఆధ్వర్యంలో గురువారం పలుసేవా కార్యక్రమాలు నిర్వహించారు. అల్లూరి సాంస్కృతిక కేంద్రంలో ఉచిత గుండె వైద్య శిభిరాన్ని నిర్వహించారు.రోటరీక్లబ జిల్లా గవర్నర్ దత్త సుబ్బారావు శిబిరాన్ని ప్రారంబించారు. విజయవాడ హెల్త్ ఆసుపత్రి వైద్యులు పరీక్షలు నిర్వహించారు. అనంతరం రుస్తుంబాద స్కూల్‌లో మొక్కలు నాటారు. కార్యక్రమంలో క్లబ్ నరసాపురం శాఖ అధ్యక్షురాలు గన్నా బత్తుల సత్యవతి, పూర్వ అధ్యక్షుడు బ్రహ్మజీ, కోట్ల రామ్‌కుమార్, తెనాకుల విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

కిరాణా షాపులో రేషన్ బియ్యం పట్టివేత

పోడూరు: కవిటం లాకుల వద్ద కిరాణాషాపులో అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బియ్యాన్ని గురువారం స్థానిక సీఎస్ డీటీ సత్యనారాయణ దాడి చేసి స్వాధీనం చేసుకున్నారు. షాపులో అక్రమంగా దాచిన 6.5 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకుని షాపు యజమాని గ్రంధి కేశవ దుర్గా కనకంపై 6ఏ కేసు నమోదు చేసినట్లు డీటీ సత్యనారాయణ తెలిపారు.

నేడు మొగల్తూరులో 'జగనన్నకు చెబుదాం'

నరసాపురం రూరల్: మొగల్తూరు మండలపరిషత్ కార్యాలయంలో శుక్రవారం జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి జగనన్నకు చెబుదాం, స్పందన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తామని వివరించారు. కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్‌సుందర్‌రెడ్డి, ఆర్డీఓ ఎం.అచ్యుత అంబరీష్, వివిధ శాఖల జిల్లా, మండల స్థాయి అధికారులు పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని మొగల్తూరు మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

అంగన్‌వాడీ పోస్టుల భర్తీకు దరఖాస్తుల ఆహ్వానం

పెనుగొండ: పెనుమంట్ర ఐసీడీఎస్ పరిధిలోని పెనుగొండ మండలంలో అంగన్‌వాడీ కేంద్రాల్లో సహాయకుల పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని సీడీపీఓ అంగర కృష్ణకుమారి ఓ ప్రకటనలో తెలిపారు. ములపర్రు-03 బీసీ-ఏ, సిద్ధాంతం -08 ఓపెన్, ములపర్రు గరువు04 ఎస్సీలకు రిజర్వు చేశామని, అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ నెల 16 సాయంత్రం 5గంటల లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. మిగిలిన వివరాలకు సీడీపీఓ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

ఉచిత న్యాయసేవలు ఉపయోగించుకోవాలి


నరసాపురం: న్యాయ విజ్ఞాన సదస్సులో మాట్లాడుతున్న చల్లా దానయ్య నాయుడు


పాలకొల్లు సెంట్రల్: న్యాయ విజ్ఞాన సదస్సులో మాట్లాడుతున్న జడ్జి వరలక్ష్మి

నరసాపురం: న్యాయస్థానాలకు పేద, గొప్ప తారతమ్యాలు ఉండవని నరసాపురం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు చల్లా దానయ్యనాయుడు అన్నారు. గురువారం న్యాయసేవా దినోత్సవాన్ని పురస్కరించుకుని మున్సిపల్ కార్యాలయం కౌన్సిల్ హాల్‌లో మండల న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సుల్లో ఆయన మాట్లాడారు. కేసుల్లో ఉండి లాయర్‌ను నియమించుకునే స్తోమత లేకుండా జైళ్లలో ఉన్న వారు, అభ్యర్థిస్తే మండల న్యాయ సేవాధికార సంస్థ ఉచితంగా న్యాయవాదిని నియమిస్తుందని చెప్పారు. కార్యక్రమంలో న్యాయవాదులు యర్రంశెట్టి దేవేంద్ర ఫణికర్, దొంగ నర్సిహరాజు, సీహెచ్ వెంకటేశ్వరరావు, నారిన శ్రీనివాసరావు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన అవసరం

పాలకొల్లు సెంట్రల్: దేశంలో ప్రతీ ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్ వరలక్ష్మి తెలిపారు. గురువారం న్యాయ విజ్ఞాన సదస్సులో భాగంగా స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో న్యాయ విజ్ఞాన సదస్సు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ సిహెచ్ పెద్దిరాజు పాల్గొన్నారు.

డీఎన్నార్ విద్యార్థులకు ఉద్యోగాలు

సాక్షి, భీమవరం: స్థానిక డీఎన్నార్ ఇంజినీరింగ్ కళాశాలలో సదర్లాండ్ గ్లోబల్ సర్వీసెస్ కంపెనీ నిర్వహించిన క్యాంపస్ సెలెక్షన్స్‌లో 15 మంది విద్యార్థులు ఎంపికయ్యారని కళాశాల అసిస్టెంట్ సెక్రటరీ కొత్తపల్లి శివరామరాజు తెలిపారు. ఎంపికైన వారికి గురువారం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మెరిట్ విద్యార్థులకు అనేక కంపెనీలు ఉద్యోగంతోపాటు ఉన్నత విద్యావకాశాలు కల్పిస్తున్నాయ ని చెప్పారు. ప్రిన్సిపాల్ ఎం అంజన్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధనతోపాటు భావవ్యక్తీకరణ నైపుణ్యాలు, అధునిక సాఫ్ట్‌వేర్స్‌పై అవగాహక కల్పిస్తున్నట్టు చెప్పారు.

అంతర్జాతీయ ప్రమాణాలు అవసరం


ఎస్ఆర్‌కేఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో మాట్లాడుతున్న రామ్మోహన్‌రావు

సాక్షి, భీమవరం: సాంకేతిక విద్యా కళాశాలలతో పాటు అధ్యాపకులు కూడా అంతర్జాతీయ ప్రమాణాలతో ఉండాలని రాష్ట్ర ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ కె.రామ్మోహన్ రావు అన్నారు. స్థానిక ఎస్ఆర్‌కేఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం ఉన్నత విద్యాసంస్థల్లో ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంక్స్ అనే అంశంపై అధ్యాపకులకు నిర్వహించిన వర్క్‌షాప్‌లో ఆయన మాట్లాడారు. సాంకేతిక ప్రగతిని దృష్టిలో పెట్టుకుని విద్యా బోధన ఉండాలన్నారు. విద్యార్థికి పాఠ్యాంశంతోపాటు ఇన్నోవేటివ్ ఆలోచనలు కలిగించాలని, నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించాలని, విద్యార్థి ఆలోచనలు పరిశోధనాత్మకంగా ఉండేలా తయారుచేయాలని సూచించారు. ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్ సాధించటంలో తమిళనాడు విద్యాసంస్థలు ఎక్కువ స్థానాల్లో ఉన్నాయని, ఆ స్థాయిని మన రాష్ట్రంలో కూడా అందుకోవాలని అన్నారు. కళాశాల డైరెక్టర్ ఎం జగపతిరాజు, ప్రిన్సిపాల్ కేవీ మురళీకృష్ణంరాజు, ఉపాధ్యక్షుడు సాగి విఠల్ రంగరాజు పాల్గొన్నారు.